# ఉద్ధారకులు!




పోలవరపు శ్రీహరిరావు

"ఇది చాలా అక్రమం, అన్యాయం."

"ఏమైనా అనండి - నా యింట్లో ఇంకో క్షణమైనా మీరుంటానికి వీల్లేదు - అంతే."

"అట్లాగంటే ఎట్లాగమ్మా! అటు మీ అత్తయ్యేమో మంచం బట్టి లేవ టంలేదు; నేను బక్కెట్ నీళ్లు మోసే ఓపికలేని బక్కవాణ్ణి - గుండె జబ్బు - ఆయాసం."

"అందుకే - మీరు బతికినంతకాలం ఈ ఘూల్లులూ ఖర్చులు భరిస్తూ, గాడిద చాకిరీ చేసేందుకు కుదరదంటున్నా - ఖచ్చితంగా! ఎంతకాలం మానెత్తెక్కి కూచ్చుంటారూ? లక్షలు కట్నాలు తప్పకెళ్లిన కూతుళ్లున్నారుగా - కొడుకే చూడాలా కలకాలం??"

"ఎంత కాలమైనా తల్లిదండ్రుల్ని ఆఖరికి పెన్షన్ సమ్మరీగా సరెండర్ జేయించి వచ్చిందంతా వ్యాపారాని కంటూ నీ భర్తే తీసుకునే!! అన్నీ పొందిన కొడుకూ కోడలూ ఈ అవ సానదశలో గెంటేస్తే ఆ దేవుడు కూడా క్షమించడమ్మాయ్ - ఆఁ !"

"ఆ దేవుడే దిగొచ్చి చెప్పినాసరే

చూడాల్సింది కొడుకేగాని - కూతుళ్లకేం బాధ్యతుంటుందమ్మా? అసలు మేం కూతుళ్లకు మాత్రం ఏమంత యిచ్చాం. పెద్దాళ్లిద్దరికీ తలో లక్షే గదా? మూడో పిల్లకి అక్షింతలైనా వెయ్యలేదూ. ఒక్కగానొక్క వంశోద్ధారకుడని - నాలుగైదు లక్షలుండే ఈ డాబా మీకే యిస్తిమి; రెండు లక్షల ప్రావిడెంట్ ఫండ్ దఖలు పరిచాం;

# ఉద్ధారకులు!

మిమ్మల్ని కలకాలం భరించడం మా వల్లగాదు. నే తెచ్చుకున్న కట్నం మీ అబ్బాయి వ్యాపారానికి తీసుకుని ఈ, డాబా నా పేర రాయించి యిచ్చారనేది మర్చిపోకండి. ఇది నా యిల్లు. మీరిక్కణ్నుంచి తెల్లారేసరికి వెళ్లిపోయారో సరే - లేకపోతే పనిమనిషితో పేడనీళ్ళు జల్లించి గెంటేస్తా- ఊ - నా కెవడడ్డొస్తాడో చూస్తా"నని ఉరిమింది, గర్జించింది.

ఏరి కోరి మేనకోడల్ని తెచ్చి ఒక్కగానొక్క సుపుత్రుడికి కట్టబెట్టి - సర్వాధారాలూ అప్పగించినందుకా రాజమ్మ 'సుప్రీం కోర్టు తీర్పు'' లాగా ప్రకటించి తలుపులు వేసుకుంది. డాబాముందరి వసారాలో - కుక్కిమంచంలో మూలుగుతున్న భార్య కాంతమ్మకు చిరుగుల శాలువాను మరోసారి సవరించాడు సూర్యారావు. కన్నీటిని కండువాతో తుడుచుకుంటూ చింకి చాపమీద పడుకున్న సూర్యారావుకు ఆ రాత్రి శివరాత్రే అయింది.

తనకు తండ్రి తాతల ఆస్తిపాస్తులనేవి ఏమీ సంక్రమించకున్నా - తన్ను పెద్ద ఉద్యోగం చేస్తూ సంపాదించినవన్నీ పిల్లల పెంపకాలకూ, విద్యలకూ, పెళ్లిళ్లకూ 'దర్జాగా' ఖర్చు చేశాడు. వంశోద్ధారకుడూ, తలగొరివి పెట్టేవాడూ ఈ గోపాలం ఒక్కడే గదా అని మొత్తం పది లక్షల వరకూ ముట్టజేశాడే గాని - తమకంటూ ఏమీ మిగుల్చుకోలేదు.

నిజానికి కూతుళ్లకి సంక్రమింపజేసింది - కొడుక్కు దక్కిందాంట్లో అయిదోవంతు కూడా వుండదు. పెద్ద వాళ్లిద్దరికీ తలో లక్షా కట్నం గాక, పది పదిహేను వేల వరకే కానుకలకూ, లాంఛనాలకూ ఖర్చు చేశారు. కోడలు రాజమ్మ కాపరానికి రావడంతో - "పెళ్లిళ్ల చేసి, తొలి పురుళ్లు పోశాక కూతుళ్లింక పిలిస్తే తప్ప పుట్టింటికి రారాదు." అనే కొత్త శాసనం అమల్లోకి వచ్చింది. ఆడపిల్లల రాకపోకలకూ, పూజా పునస్కారాలకూ, ఆనవాయితీలకూ మా తర్వాత వాడే బాధ్యుడు గదా అని - చేతనైందంతా సంక్రమింపజేసినందుకు గోపాలం "ఇలా అంటాడేం?!" అని విస్తుపోటం తప్ప ఏం చెయ్యగలరా వృద్ధులూ??

మూడో ఆడపిల్ల రజని విషయం మరో కధ. కాలేజీలో చదివేప్పుడే ఓ కుర్రాడితో ప్రేమ నిచ్చిపుచ్చుకుందట. అతనికి ఉద్యోగం రాగానే "పెళ్లాడతాము" అని కన్నవారి ఆగ్రహానికి గురైంది. "కులాంతర వివాహంతో మా తలలు నరక్కు" అని అన్నావదినెలు ఖండించారు. ఆ బిడ్డ అంతకంటె పౌరుషంతో అలిగి - అప్పటికప్పుడు కట్టుబట్టలతో బయటికి వెళ్లిపోయింది. మర్నాడే ప్రేమించుకున్న వాళ్ల పెళ్లి జరిగిందని అంతా చెప్పుకుంటుంటే తెలిసింది.

********

అర్ధరాత్రివేళ ఈదురుగాలితో వాన జల్లు.

సూర్యారావు చాలాకాలంగా మడ

---

## వీక్లీ పోస్ట్

### "ఓ హెన్రీ" కథ

ఫిబ్రవరి 22, 1956 ఆంధ్ర సచిత్ర వారపత్రిక నుండి 28-9-90 సంచికలో ప్రచురించిన "ఓ హెన్రీ" గురించి విపులంగా వ్రాసినందుకు నాకెంతో ఆనందంగా ఉంది.

పాత రోత అని తెలుగులో అంటే ఓల్డ్- గోల్డ్‌గా భావించే నాకు ఆంధ్ర సచిత్ర వారపత్రిక గోల్డ్‌గా భావిస్తున్నాను. ఇలాటి మంచివి ప్రచురించి పఠనాసక్తి కలిగిస్తున్నందులకు మీకు హృదయ పూర్వక ధన్యవాదాలు.

తురగా సీతారామయ్య
వానవాయిపేట-533103

దసరా

సంపుటి: 83, సంచిక: 6, 28-9-1990

ఆం.స.వా. పత్రిక (దసరా సంచిక) సాంతం చదివాను! చెప్పొచ్చేదేమిటంటే- కొంద నాలిక్కి మందేస్తే వున్ననాలిక కూడా వూడినట్లు "సాహితీ పజిల్- టిట్‌ఫర్ టాట్" శీర్షికలు పూర్తిగా తీసివేశారే అని బాధ! మీకిది న్యాయమా!ధర్మమా! కథలెక్కువగా వేస్తున్నారు!వో.కే! సీరియల్స్ విషయం!మోహినీ తాండవం, సాగరమథనం" మటుక్కి కుతూహలం+విశిష్టత సంతరించుకున్నాయి (కుంటున్నాయి). ఫరబి (అయినప్పటికి) మా (నా)బోటి నిరుద్యోగుల కువయుక్తమైన 'పజిల్స్' వారంవారం విధ్యకుండా ప్రచురించండి! ప్రచురించగలరు! అని విశ్వసిస్తున్నాను!

'డెంటల్ హెల్త్ క్విజ్' వెరీఫైన్!, 'వెండితెరపై కుటుంబ సభ్యులు'', 'ఓ హెన్రీ కథ' పత్రికకే హైలైట్!

గొడవర్తి సూర్యమోహనరావు, ముంగండ

విజయ షోరూమ్
జె డి హాస్పటల్ రోడ్, గవర్నరుపేట,
విజయవాడ-2, ఫోన్ 77142
వివాహాది శుభకార్యములకు వలయు అన్నిరకముల ఫ్యాన్సీ వస్త్రములకు వెంకటగిరి వగైరా అసలు వెండిజరీ చీరెలకు దయచేయండి.

పిల్లల సచిత్ర మాసపత్రిక
బాలరంజని
చదవండి!
ఆంధ్రపత్రిక ప్రచురణ!!

తలుపెట్టి తలదిండుగా వాడుకుంటున్న పాత జంబుకానాను తీసి - భార్య మంచంమీద జల్లుపడకుండా వసారా కమ్మీకి వ్రేలగట్టాడు. తన చింకి దుప్పట్నికూడా ఆమెకు కప్పి - మంచాన్ని పూర్తిగా వెనక్కి, గోడకంటా జరిపాడు. కోళ్లు కూసే వేళగ్గాని వాన తగ్గిపోలేదు.

డాబాలో పిల్లలతో సహా అందరికీ తలో గదీ కేటాయించినా - యింకా రెండు గదులు ఖాళీగానే వుంటయ్. అయినా - గత వేసవి నుంచీ తలిదండ్రులీ వసారాలోనే తలదాచుకుంటూ, భోజన భాజనాలకైనా లోపలికి వచ్చే అనుమతి లేక అవస్థలు పడుతున్నారని తెలిసినా వంశోద్ధారకుడు భార్యను మందలించలేదు; కనీసం తల్లిదండ్రులను పలకరించడం కూడా యిష్టం లేనట్టు సంచరిస్తున్నాడు.

అలాంటివాడు - ఇప్పుడు భార్యను గద్దించి తమకు కనీస సౌకర్యాలు కల్పిస్తాడనే ఆశలడుగంటాయి. అసలు - గోపాలం సంప్రదింపులేకుండా రాజమ్మ ఇలాంటి "తుది నిర్ణయం" ప్రకటించి వుండదు!!

తెల్లవారాక ఏమి చెయ్యాలి? తర్వాత కొడుకు మీద మనోవర్తంటూ పాపర్ దావా వేసినా - అత్తేలే దాకా ఎలా ఎక్కడ బతకాలి? సమస్య విష మించిన సుడిగుండంలా సూర్యారావును ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.

యధా ప్రకారం పని మనిషి పాల పేకెట్లతో సహా వచ్చి గంట పైనే గడిచింది. కాఫీ వాసనా, పిల్లల గారాల కబుర్లూ తెలుస్తూనే వున్నయ్. కాని - ఈ ముసలాళ్లకు రోజూలాగా కాఫీ అయినా అందించే సూచనల్లేవు!

గత్యంతరం లేకపోయినా - యింతకంటె "హీనం"గా - "దేహీ" అంటూ - ఈ పంచలో బదకడానికి సూర్యారావు లోని "రిటైర్డ్ ఆఫీసర్" ఆత్మాభిమానం అంగీకరించలేదు. ఓ నిర్ణయానికి వచ్చి - దంత ధావనాలూ, మొహాలు కడగడం వంటి నిత్యకృత్యాలు పూర్తి చేశాడు. భార్య మోమును కూడా తుడిచి, నుదుట కుంకుమబొట్టు పెట్టి - గబగబా బయటికి నడిచాడు.

## మళ్ళీ సినిమాల్లో భాగ్యశ్రీ



భాగ్యశ్రీ మళ్ళీ సినిమాల్లోకి వస్తోంది
ఆమె ఈ కొంతమంది ఒత్తిడిపై మళ్ళీ
నిర్ణయం తీసుకుందట. కాని సినిమాల్లో
తమ కోడలు నటించటం యిష్టం లేదు
అత్తమామలకు అయినా భర్త వాళ్ళకు
నచ్చచెప్తున్నాడు తన భార్య మీద ఈగ
కూడా వాలనివ్వనని వాగ్దానాలు
చేస్తున్నాడు భర్త ప్రోత్సాహంతోనే
భాగ్యశ్రీ మళ్ళీ సినిమాల్లోకి వస్తోందేమో
అనిపిస్తోంది, అతని హడావుడి
చూస్తుంటే తమ్ము ఎవరికైనా చేదా!
కావాలంటే ఎవరు మాత్రం
నటించవద్దని అత్తగారు చెప్పింది!

రోడ్డు కవతల "నాయర్ టీ బంక్" ఉండడం తమకు చాలా సందర్భాలలో వరప్రసాదమే అయింది. సూర్యారావు స్ట్రాంగ్ కాఫీ తాగి, ఓ గ్లాసుతో స్పెషల్ మిల్క్ తీసుకువచ్చి భార్యకు తాగించాడు. ఖాళీ గ్లాసు తిరిగి ఇచ్చి వస్తూనే ఓ ఆటో బేరమాడితెచ్చాడు. ఆ డ్రయివర్ సాయంతో భార్యనెక్కించి, కుక్కి మంచం కింద వున్న పాతసూట్‌కేస్‌తో తనూ ఎక్కి రైలు స్టేషన్‌కు ప్రయాణం సాగించాడు.

****************

"ఇంత కాలానికి ఈ కూతురిల్లు గుర్తు వచ్చిందా" అంటూ సకల మర్యాదలూ చేసిన పెద్ద కూతురూ, "ఎంత కాలానికి మామీద దయకలిగిందీ!" అని గౌరవించిన పెద్దల్లుడూ - రెండో రోజుకే మొహాలు మాడ్చుకున్నారు.

"అమ్మమ్మా, తాతయ్యా" అంటూ చేరువైన పిల్లల్ని శాపనార్థాలు పెడుతూ అవతలికి లాక్కెళ్లారు.

ఆ మర్నాటి రాత్రే "ఏదో దయతో వచ్చారనుకున్నాం - తొందరగా దయ చెయ్యమనడం మంచిదోయ్! నాల్రోజులుంటే - డాక్టర్లూ మందులూ అనగలు!!" అని అల్లుడు అమ్మాయితో అనడం వినిపిస్తూనే వుంది.

తర్వాత రెండో కూతురింటి కెళితే - అలా మూన్నాళ్ల ముచ్చటైనా దక్కలేదు. రెండో జాములోనే ఆ కూతురు కుండబద్దలు గొట్టేంది. "బాగున్నంత కాలం కొడుక్కీ, కోడలికీ చాకిరీ చేసి, పెన్షన్‌తో సహా దోచబెట్టి - ఇప్పుడు మాతో చాకిరీ చేయించుకోడాని కొచ్చారా అన్నారు మా ఆయన" అంది. మళ్లీ "మా వారిప్పుడే ఆఫీసు నుంచి ఫోన్ చేశారు. వారి చెల్లెలి మరిది పెళ్లి కిప్పూటే బయల్దేరాలి - పెట్టెలు సర్ది రెడీగా వుండమన్నారు" అనేసింది

*****************

అప్పటికే రిస్టువాచీ, ఉంగరాలు, నగలూ, దారి ఖర్చులకూ మందులకూ పళ్లూ, బిస్కెట్లకూ ఖర్చయిపోయాయి.

రెండో కూతురింటినుంచి బైట పడేసరికి సూర్యారావుకు శూన్యమే గమ్యంగా తోచింది.

కాటికాపరిగా వున్న హరిశ్చంద్రుడికి చంద్రమతి పయ్యెద చాటునున్న మాంగల్యం తోచినట్టుగా - కాంతమ్మ కంఠ సీమలో పసుపుతాడుకు మిగిలివున్న మాంగల్యం అగుపించింది. కృష్ణవేణీ పరీవాహక ప్రదేశాల్లో పుట్టి, పెరిగి,

# మీకు తెలుసా!

## అన్నీ ఇన్‌స్పెక్టర్ పాత్రలే!

ఇంతేజార్‌లో హీరోగా నటించిన జగదీష్‌రాజ్ 1952లో సి.ఐ.డి.లో ఇన్‌స్పెక్టరు పాత్ర ధరించాడు. అప్పటి నుంచి 144 చిత్రాల్లో ఇన్‌స్పెక్టర్ పాత్రే వేశాడు . ఇలా ఒకే పాత్రను యిన్ని చిత్రాల్లో నటించిన ఘనత జగదీష్‌కే దక్కిందట.

## తొలి ప్లేబ్యాక్ చిత్రం

1935లో న్యూథియేటర్స్ వారు తొలిసారిగా ప్లేబ్యాక్ పాటను ప్రవేశపెట్టారు. ఆ చిత్రం పేరు "ధూప్‌చాన్" (భాగ్య చక్ర). ఆ పాట బృందగానమట.

## పౌరాణిక చిత్రాల్లో ఎక్కువ పాత్రలు

ఎన్.టి. రామారావు అనేక పౌరాణిక చిత్రాల్లో నటించడమే కాకుండా అనేక పాత్రలు పోషించారు. తెలుగు, తమిళ భాషలకు చెందిన 42 పౌరాణిక చిత్రాల్లో రామారావు నటించారు.



## ప్రథమ సంగీత దర్శకురాలు

జద్దన్‌బాయ్ (నర్గీస్ తల్లి) సంగీత దర్శకత్వం వహించిన తొలి మహిళట. ఆమె "తలాష్-ఎహాన్" చిత్రానికి సంగీతమే కాకుండా, నిర్మాణ బాధ్యతలను కూడా చేపట్టింది.

## ఒకే చిత్రంలో అనేక పాత్రలు

ఒకే చిత్రంలో అనేక పాత్రలు ధరించిన ఘనత సంజీవ్‌కుమార్‌కు దక్కుతుంది. 1974లో విడుదలైన "నయాదిన్ నయీరాత్" చిత్రంలో సంజీవ్‌కుమార్ తొమ్మిది రకాల పాత్రలు పోషించారు.

## ఎక్కువ పాటలున్న చిత్రం

ఎక్కువ పాటలున్న చిత్రం "ఇంద్ర సభ"ట. మదన్ థియేటర్స్ వారు 1932లో ఈ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో 71 పాటలున్నాయి. ఇంతవరకు ఏ చిత్రమూ ఈ రికార్డును అధిగమించలేదు.

## ఎక్స్‌ట్రాలు

సినిమాల్లో ఎక్స్‌ట్రా నటీనటులను తీసుకుంటుంటారు. ఎక్కువ మంది ఎక్స్‌ట్రాలను సర్ రిచర్డ్ అటెన్‌బరో నిర్మించిన "గాంధీ" చిత్రంలో తీసుకున్నారు. ఈ చిత్రంలో గాంధీ అంతిమయాత్రలో 3 లక్షల మంది ఎక్స్‌ట్రాలున్నారట.

## ఎక్కువ చెల్లించే యాక్టర్లు

నటీనటుల్లో అమితాబ్ బచ్చన్‌కు ఎక్కువ డబ్బు చెల్లింపబడుతుందట. కోటి•రూపాయలు బచ్చన్‌కు యిస్తుండగా, 25 లక్షలు శ్రీదేవికి యివ్వబడుతోంది.

## మొదటి సినిమాపాట

మొట్టమొదటి సినిమా పాట "ఆలం ఆర"లో డబ్ల్యు ఎం. జాన్ పాడాడట. ఈ చిత్రం 1931లో విడుదలైంది.

## బట్టతల యాక్టరు

నటుడు మన్‌మౌజి 200 చిత్రాల్లో నటించాడు. విశేషమేమంటే ఈ అన్ని చిత్రాల్లోను అతను బట్టతలతోనే నటించాడట్ట.

## వివిధ భాషల్లో నటించిన నటుడు

చోటు దాదాగా పిలువబడే ఇంద్రవదన్ పురోహిత్ ఆరు భాషల్లో 200 చిత్రాలకు పైగా నటించాడు.

-తిలక్

బ్రతుకు గడిపిన ఆ దంపతులు - యిక కృష్ణలోనే చిర నిద్రపోదామని నిర్ణయించుకున్నారు. ఆ నదీమ తల్లిని చేరడానికావలసిన రైలు టిక్కెట్ల కోసం మిగిలిన ఆ మాంగల్యమే తోడ్పడింది.

*****************

స్లీపర్ కోచ్‌లో పడుకున్న కాంతమ్మను చూస్తూ - సూర్యారావు కూర్చునేవున్నాడు. ట్రావెలింగ్ టిక్కెట్ ఎగ్జామినర్ వచ్చి తన డ్యూటీ చేసి - ఆ పెట్టెలో ఓ మూలనున్న తన సీట్లో కూర్చుని రిజర్వేషన్ ఛార్ట్ సరిచేసుకుని - లైట్లు తీసేసాడు. అక్కడక్కడా బ్లూలైట్లు మాత్రమే వెలుగుతున్నాయ్. ప్రయాణీకులు హాయిగా జోగుతున్నారు.

తెల్లవారుఝామునకాంతమ్మఏడుస్తూ తుళ్లిపడబోగా సూర్యారావు పొదివి పట్టుకుని "పీడకల గన్నావా!" నేనిక్కడే నీ పక్కనే వున్నా కాంతం - పడుకో" అంటూ సముదాయిస్తున్నాడు. ఈ కళ్ళింతలకు కొందరు మేలుకున్నట్టున్నారు. ఒకరిద్దరు అటూ ఇటూ వెళ్లినట్టు కూడా తోచింది.

కాంతమ్మశోకాన్నాపుకుంటూభర్తను తన ప్రక్కే కూర్చోమని సైగ చేసింది. తర్వాత ఆయన్ని ఆసరాగా చేసుకుని తనూ కూచుంది. వణికే గొంతుతో "చేసిన పాపం చెబితే పోతుందంటారు. మీకు తెలియకుండా ఒకే ఒక్క విషయం దాచానండీ!" అంది.

సూర్యారావు "ఫర్వాలేదు కాంతం. గంటకో జాముకో దేవుడికే సంజాయిషీ చెప్పకుంటాం గదా... నువ్వూరికే హైరానపడక, కాస్సేపు పడుకో" అన్నా, ఆమె వినలేదు.

"చిన్న పిల్ల రజని తన పెళ్లికి ముందు అర్ధరాత్రి మళ్లీ మనింటికి వచ్చిందండీ. నా పాదాలు పట్టుకుని - తన కన్నీళ్లతో కడిగింది - అయినా నా మనసు కరగలేదు...'నాకు ఎవళ్లూ ఏమీ యివ్వకండి; కన్నతల్లిగా నువ్వొచ్చి నా పెళ్లి చూచి నాలుగక్షింతలు వెయ్యమ్మా' అని అడిగింది. నేను మనసులో ఏమనుకున్నా - పైకి 'నా భర్తే నా దేవుడు. ఆయన అంగీకరించని పెళ్లి నీకు నువ్వే చేసుకుంటున్నావుగా.

నేనాయన ఆజ్ఞ లేకుండా గడపదాటనని నీకు తెలవదా?! 'ఫో ఫో' అని తన్నినట్టు తోసేశానండీ" అని చెప్పి గోడు గోడున విలపిస్తోంది.

సూర్యారావు ఆమె వీపును సవరిస్తూ "ఇప్పుడా సంగతి గుర్తు చేసుకుని ప్రయోజనం ఏమిటి పిచ్చిదానా! మనం ఆత్మజ్ఞానం లేక అలాంటి తప్పు లింకెన్ని చేశామో - చివరికిన్ని అవమానాల్నీ, కష్టాలూ పడ్డాం! అంతే అని సరిపెట్టుకుందాం ఈ జన్మకి" అన్నాడు.

ఆమె చాలావరకు తెప్పరిల్లినా - తన మాటల్ని ఆపలేదు. "ఆ పిల్లే కల్లోకొచ్చి శపించిందండీ... ఆనాడట్లా కాళ్లతో మట్టగించిన కూతురు - ఇప్పుడు నీకూ, నీ దేవుడికీ సేవలు చేసి, పల్లకీలో ఎక్కించి ఊరేగిస్తుందని వచ్చారా? సంతోషం" అంటూ. నా చెంప మీద ఛెళ్లున కొట్టిందండీ. అందుకే కల్లింతలై లేచిపొయ్యాను" అంది. భర్త లాలనతో మళ్లీ మేను వాల్చిన ఆమె కింక నిద్రపట్టలేదు.

తెల తెలవారుతుండగా టి.టి.ఇ. మళ్లీ వచ్చి సూర్యారావును కుదుపుతూ "లెండి లెండి - స్టేషన్ వచ్చేసింది. దిగండి మరీ!" అని తొందరించాడు.

కొద్దిసేపటి క్రితం మాత్రమే కునుకుపట్టిన ఆయన గాభరాగా కళ్లు నులుముకుంటూ లేచి, కిటికీ లోంచి బైటికి చూచాడు. "ఇది తెనాలి గదా - మేం వెళ్లాల్సింది విజయవాడండీ" అన్నాడు. టి.టి.ఇ. టోపీని సవరించుకుంటూ "అవున్లెండి! ఈ పెట్టె గుంటూరుది - దిగండి చెబుతా" నంటూ చేయిపట్టి పెద్దావిడ్నీ దింపడంలో సాయం చేశాడు.

ఒక పోర్టర్‌ను "మంగపతీ! ఈ బాబుగారి సామానేముందో త్వరగా దించు" అంటూ ఆయనే పురమాయించాడు. పాత సూట్ కేస్‌ను అందించిన సూర్యారావు "ఇంకేం లేవులెండి" అంటూ పెట్టె నుంచి దిగేసరికి ఆ అధికారి "మంగపతీ, ఈ యిద్దర్నీ మనింటికి తీసుకెళ్లి అమ్మగారికి చెప్పు నే నెనిమిదింటికల్లా వచ్చేస్తానని!! వీరు తర్వాత రైల్లో వెళ్తారులే" అని - కదులుతున్న రైలు పెట్టెలో ఎక్కేశాడు.

అంతా ఓ విచిత్రమైన కలలాగా శర

# ఉద్ధారకులు!

వేగంతో జరిగినట్టయింది. ఈ మాటలకూ, చేతలకూ లంగరందటం లేదు. పెట్టె నెత్తుకుని "అమ్మగారూ, మెల్లగా - ఆ .... ఎదురుగానే అయ్యగారిల్లు - మెల్లగా పదండి" అంటూ బిడ్డలా, చేయి పట్టుకుని నడుపుతున్న మంగపతి కిరవై ఏళ్లుంటాయి. సూర్యారావు విచికిత్సతో "అబ్బాయ్ - ఇంతకీ మమ్మల్నిట్లా అర్థంతరంగా దింపి వెళ్లినాయనెవరో?" అని అడిగాడు.

మంగపతి: "ఆ బాబుగోరి కిది మామూలే నండి! సేయితులైనా, సుట్టాలయినా అగుపిత్తే వొదల్రుండి - మా సెడ్డ బెమల్లెండి ఆరికీ అమ్మగోరికీని!! అద్దదుగో - ఇదే ఆరి కోట్రు" అంటూనే తలుపు తట్టాడు.

ఆ క్వార్టర్ తలుపు తెరిచింది ఎవరో తటిల్లత అనిపించింది. తక్షణం ఈ వృద్ధదంపతుల గ్గుర్తు తగిలింది - చిన్న కూతురు రజని. మరుక్షణంలో ఆ బిడ్డ తల్లిని కావులించుకుని డగ్గుత్తికతో "ఇంత నీరసంగా యిట్లా అయిపోయావెం అమ్మా! కళే మాసిపోయినట్టు మీరు తగ్గిపోయారేం నాన్నగారూ!!" అంటూ లోపలికి తీసుకెళ్లింది.

*****************

ఆ తర్వాత నెల రోజులకు చూస్తే - సూర్యారావు, కాంతమ్మలను ఆత్మహత్యకు తలపడిన దంపతులని ఎవరూ అనుమానించలేరనిపించింది.

ఇద్దరూ ఆరోగ్యాలు బాగుపడి, మంచి మంచి దుస్తులతో కళకళలాడుతూ - రజనికి గల మగబిడ్డతో ఆడుకుంటున్నారు.

"మా తల్లిదండ్రులూ, బంధువులూ వస్తే రజని సకల సేవలూ చెయ్యడంలేదా? మీరూ మాకు పూజనీయులేనండీ.... పెద్దల్ని సేవించడం మా ధర్మంగా భావించాలి గాని - మగబిడ్డలదే బాధ్యత అనీ, కట్న కానుకలిచ్చిన వాళ్లే బంధువులనీ భావించడం మరీ మూర్ఖత్వం సుమండీ" అన్నాడు చిన్నల్లుడు.

"మనోవర్తికి దావా వగైరా, ప్రతీకారాలూ, పగలూ తలపెట్టకండి నాన్నగారూ. నేను మిమ్మల్ని సుఖపెట్టలేనంత ఎలహీనురాల్ని కాదు. నే ట్యూషన్లు చెప్పి సంపాదిస్తున్నది మీ అల్లుడు గారు తాకడంలేదు. మీరేం సంకోచించక - మాకో అండగా వుండండి చాలు" అంది రజని.

మనుమడు చైతన్య - తాతగారు చెప్పిన అక్షరాలే దిద్దుతూ, ఆయన నేర్పిన శతక పద్యాలే వల్లిస్తున్నాడు. అంతే గాని - ఇప్పుడు తల్లి దగ్గర ఏడువుకోడమే లేదు.

కాంతమ్మగారు మళ్లీ కొత్త సత్తువ చేకూరి కొద్ది కొద్దిగా యింటి పనుల్లో సాయం చెయ్యగలుగుతోంది.

"పది లక్షలకు పైగా పొందిన సుపుత్రినికంటె - పది పైసల ఆకూ వక్కలైనా ఎరుగని చిన్నల్లుడే తమ కేదుగడ అయినా"డని తమ బంధుకోటికి చాటుకున్న వృద్ధదంపతుల ఆనందానికి హద్దులు లేవు!

